www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 నవంబర్ 2024
5
అన్నమయ్య

డిఎస్‌సిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పలమనేరు కుట్టీ స్టడీ సెంటర్ వారిచే శనివారం మదనపల్లె పట్టణం, గొల్లపల్లి సర్కిల్ ప్రధానశాఖ గ్రంథాలయలో డిఎస్‌సి అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో ఎస్‌జిటి, ఎస్‌ఎ విభాగాలలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఉచిత శిక్షణపై రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ఫ్యాకల్టీచే అవగాహన కల్పించబడునన్నారు కుట్టిలో ప్రముఖ అధ్యాపకులైన ఆర్.కె.మాస్టార్, జి.ఎస్.రావు తదితరులతో శిక్షణ ఇవ్వబడునన్నారు. ఈ సదస్సుకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేయబడునన్నారు. ఈ అవకాశాన్ని డిఎస్‌సి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9491844963, 9490795693 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కరువు కోరలు!

కడప, అన్నమయ్య జిల్లాల్లో కరువు కోరలు చాసింది. 2024 ఖరీఫ్ సీజన్‌లో క్షామం విలయతాండవం చేసింది. ఫలితంగా అన్నమయ్య జిల్లాలో 48.47 శాతం విస్తీర్ణం సాగుకు పరిమితం కావడం ఆందోళన కలిగిస్తోంది. కడప జిల్లాలో 36 మండలాల్లో 10 మండలాల్లో, అన్నమయ్య జిల్లాలో 23 మండలాల్లో కరువు కరాళనృత్యం చేసింది. ఇందులోని 19 మండలాలను మాత్రమే కరువు ప్రాంతాలుగా ప్రకటించి చేతులు దులుపు కుంది. కడప జిల్లాలో 10 మండలాల్లో వర్షపాత లేమి, పంటల సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ గాలికి వదిలేసింది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు వేల గ్రామాలున్నప్పటికీ వందలాది గ్రామాలకు తాగునీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని కొనుగోలు చేయాల్సిన వస్తోందనే ఆవేదన వినిపిస్తోంది. సాగు దగ్గుదల, తాగునీటి కటకటల నేపథ్యం ఫలితంగా గ్రామాల్లో విజయదశమి, దీపావళి వంటి పండుగలకూ క'న్నీటి' వెతలు తప్ప లేదు.

అన్నమయ్యలో 48.47 శాతమే సాగు
కడప జిల్లాలోనూ మూడింట వర్షపాత లోటు
పి.అనంతపురంలో మూడ్రోజులకోసారే తాగునీరు
రూ.750 చొప్పున ట్యాంకర్ కొనుగోలు
పర్వదిన వేడుకలపైనా కరువు పంజా

చక్రాయపేట మండలం ఏండ్లవాండ్లపల్లెలో ఎండిపోయిన వేరుశనగ పంటను చూస్తున్న రైతులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాలను కరువు కబళించింది. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో అన్నమయ్య జిల్లాలో 1,61,426 వేల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా 77,763 ఎకరాల్లో మాత్రమే సాగు కావడం కరువు తీవ్రతకు అద్దం పడుతోంది. 48.47 శాతం మాత్రమే పంటలు సాగు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఖరీఫ్ సీజన్ ఆరం భం నుంచి కరువు కాటేసింది. అన్నమయ్య జిల్లాలో రైల్వేకోడూరు, రాజంపేట రాయచోటి నియోజ కవర్గాలను మినహాయిస్తే మిగిలిన ఐదు నియోజక వర్గాల పరిధిలోని మండలాలన్నీ వర్షపాత లేమిని ఎదు ర్కొనడం ఆందోళన కలిగిస్తోంది. కడప జిల్లాలో 13.28 లక్షల ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణాన్ని కలిగి ఉంది. 3.45 లక్షల ఎకరాలు కాలువలు, బోర్ల కింద, 99 వేల ఎకరాలు చెరువుల కింద సాగవుతోంది. 5.94 లక్షల ఎకరాలు వర్షాధారంపై ఆధారపడి ఉంది. 2024 ఖరీఫ్‌లో జూన్ ముందస్తుగా వర్షాలు కురవడంతో 1.65,485 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేశారు. 89.11 శాతం విస్తీర్ణంలో విత్తనం పడింది.

ముంచిన లోటు!

అన్నమయ్య జిల్లాలో 743.7 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది.346.6 మి.మీ మాత్రమే వర్షపాతం నమోదైంది. మైనస్ 7.5 శాతం లోటు వర్షపాతం నమోదు కావడం పంటల సాగుపై ప్రభావం చూపించింది. జిల్లాలోని 30 మండలాల్లో 11 మండల ప్రాంతాల్లో రెండుసార్లు చొప్పున వెరసి 39 డ్రైస్పెల్స్ నమోదు కావడం గమనార్హం. మూడు మండలాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా, 13 మండలాల్లో సాధారణ, 10 మండలాల్లో వర్షపాత లేమి నమోదు కావడం ఆందోళన కలిగించింది. కడప జిల్లాలోనూ కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బద్వేల్, పెద్దముడియం, తొండూరు, వేంపల్లి, అట్లూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట చక్రాయపేట మండలాల్లో లోటు వర్షపాతం ఆందోళన కలిగిస్తోంది. పెద్దముడియం మండలంలో గరిష్టంగా మైనస్ 44.1 శాతం, కనిష్టంగా పోరు మామిళ్లలో 24.6 శాతం లోటు వర్షపాతం నమోదు కావడం గమనార్హం.

దాహం కేకలు

అన్నమయ్య జిల్లాలో భూగర్భజలాలు అడుగంటిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి మండలంలో మరింత లోతుగా పడిపోయినట్లు కనిపిస్తోంది. లక్కిరెడ్డిపల్లి మండలంలోని పి.అనంతపురం దళితవాడలో మూడు రోజులకు ఒక సారి తాగునీరు సరఫరా అవుతోంది. పాత సబ్‌మెర్సిబుల్ మోటారు నుంచి వచ్చే సన్నటి నీటి ధార గ్రామానికి సరిపోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. చేసేదేమీ లేకపోవడంతో రూ.750 చొప్పున ట్యాంకరు తెప్పించుకుని గొంతు తడుపుకుంటుండడం గమనార్హం. కడప జిల్లాలోనూ కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బద్వేల్, పెద్దముడియం, తొండూరు, వేంపల్లి, అట్లూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట చక్రాయపేట వంటి మండలాలో వందలాది మీటర్లలోతు బోర్లు వేసినప్పటికీ గంగజాడ కనిపించడం లేదు. జిల్లాలో ఏప్రిల్, మేల్లో సుమారు 500 గ్రామాలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనే అవ కాశం ఉందని అంచనా.

తాగునీటిని సరఫరా చేయండి

పి.అనంతపురం దళితవాడకు సకాలంలో తాగునీటిని అందించండి. మూడ్రోజుల వరకు ఆగాల్సి వస్తోంది. తాగునీటి కోసం లక్కిరెడ్డిపల్లి నుంచి రూ.750 చొప్పున చెల్లించి ట్యాంకరు తెప్పించుకుని నీళ్ల తాగుతున్నాం.

- కె.వెంకటరమణ, స్థానికుడు, పి.అనంతపురం, లక్కిరెడ్డిపల్లి.

అప్పులు తప్పడం లేదు

నాకు ఐదెకరాలు ఉంది. మూడెకరాలు మామిడి, రెండెకరాలు వేరుశనగ సాగు చేశా. ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ దిగుబడులు నామమాత్రం. వర్షాలు లేకపోవడంతో అంతంత మాత్రమే పంట చేతికి వచ్చింది. పెట్టుబడి సొమ్ము దక్కడమూ గగనంగా మారింది.

- నంది బాబు, రైతు, నందివాండ్లపల్లి, లక్కిరెడ్డిపల్లి.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

- మహిళలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీలో కలెక్టర్ శ్రీధర్

మహిళకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి-రాయచోటి

దీపావళి కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయడం పేద మహిళల జీవితాలలో నిజమైన వెలుగులు నింపుతుందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం రాయచోటి బంగ్లా సమీపంలోని జూనియర్ కళాశాల మైదానంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా దీపం-2 పథకాన్ని ప్రారంభించడం సంతోషించదగిన విషయమన్నారు. 1999-2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారన్నారు. దీపం-2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. జిల్లాలో 3,74,252 మందికి ఏడాదికి రూ.32 కోట్ల మేర ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరుతుందన్నారు. నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు పేద మహిళలకు ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. దీనిపై అందరూ అవగాహన కలిగించుకోనీ ఎక్కడ దరఖాస్తు చేయవలసిన పనిలేదని ఆధార్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదని ఇప్పటికే గ్యాస్ కనెక్షన్‌కు మీ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది కాబట్టి ఆటోమేటిక్‌గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరుతుందన్నారు. మీరు గ్యాస్ బుక్ చేసుకుని డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లిస్తే ఆ సొమ్మును 48 గంటల్లోగా తిరిగి వారి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సంవత్సరానికి మూడు సిలిండర్లకు పెట్టే ఖర్చు ప్రభుత్వం తిరిగి చెల్లించడం వల్ల ప్రతి పేద ఇంటికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం చక్కటి ఆలోచనతో సూపర్ సిక్స్‌లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకాన్ని అర్హులైన వారందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గ్రామ వార్డు సచివాలయంలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. దీపం-2 పథకంతో పాటు సామాజిక పింఛన్ల రూపంలో మరొక సంక్షేమ లబ్ధి కూడా ప్రత్యక్షంగా ప్రజలకు ఇంటివద్దనే అందుతోందన్నారు. జిల్లాలో ప్రతి నెల రూ.90 కోట్ల మేర సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ రోడ్డుపై కూడా గుంతలు లేకుండా పనులు చేపట్టడాన్ని నవంబరు 2న శనివారం ముఖ్యమంత్రి రాష్ట్రంలో లాంఛనంగా ప్రారంభిస్తున్నారన్నారు. సదరు కార్యక్రమాన్ని జిల్లాలో శనివారం సంబేపల్లిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా మూర్తులకు ఇదొక మహోత్సవమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర తీవ్ర ఆర్థిక పరిస్థితిని కూడా లెక్కపెట్టకుండా మహిళల పట్ల ఉన్న ఎనలేని అభిమానంతో సూపర్ సిక్స్ అమలులో భాగంగా దీపం-2 పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నారు. ఎంతోమంది మహిళల కళ్ళల్లో ఆ వెలుగు స్పష్టంగా కనబడుతోందని తెలిపారు. మహిళా మూర్తులందరూ చంద్రబాబు పట్ల ఎనలేని ప్రేమాభిమానాలు చూపుతున్నారని, ఈ పథకాన్ని అర్హులైన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను కలెక్టర్, జెసి, టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా మహిళా లబ్ధిదారులకు అందజేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్‌డిఒ శ్రీనివాస్, ఐఒసి సేల్స్ అధికారి ప్రవీణ్ కుమార్, డిఎస్‌ఒ రఘురాం, టిడిపి నాయకులు రాహుల్ రెడ్డి, అధికారులు, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

మొరాయించిన సర్వర్లు...పింఛన్ల పంపిణీలో కష్టాలు

పింఛను కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు

ప్రజాశక్తి-పుల్లంపేట

సర్వర్ల మొరాయింపుతో మండల వ్యాప్తంగా సామాజిక పింఛన్ల పంపిణీలో అంతరాయం చోటుచేస్తుంది. అధికారులు, చంటి పిల్లల తల్లులైన అధికారులు ఉదయం ఐదు గంటలకే పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూడా సర్వర్ మొరాయింపుతో ఇటు పింఛనుదారులు, అటు అధికారులు ఉదయం నుంచి టిఫిన్ కూడా లేకుండా పడిగాపులు కాస్తున్నారు. లబ్ధిదారుల వేలిముద్రలు సాంకేతిక సమస్యవల్ల సర్వర్లు స్వీకరించకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం మొదటి రోజే పంపిణీ 100 శాతం పూర్తి చేయాలన్న ఒత్తిడితో అధికారులు ఉదయాన్నే హాజరయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్దారులకు పంపిణీ చేసే సర్వర్లను బాగా పనిచేసే విధంగా ఉంటే త్వరగా లబ్ధిదారులకు పింఛను ఇచ్చేందుకు సులువుగా ఉంటుందని అధికారులు తెలియజేస్తున్నారు. పింఛన్ల పంపిణీలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

పింఛను కోసం పడిగాపులు

ఉదయం ఆరు గంటల నుంచి పింఛను కోసం ఎదురుచూస్తున్నా. సర్వర్ నిలిచిపోవడంతో ఉదయం నుంచి ఏమి తినకుండా ఇక్కడే పింఛన్ కోసం ఉన్నాను. బిపి, షుగర్ సంబంధిత వ్యాధులతో సతమతమవుతున్నా. ప్రతినెలా ఒకటో తేదీ పింఛను సర్వర్ బాగా పనిచేసే విధంగా అధికారులు చూడాలి.

- దేసూరి లక్ష్మీనారాయణ, పింఛనుదారుడు, పుల్లంపేట.

రేపు డిఆర్‌సి సమావేశం

ప్రజాశక్తి-రాయచోటి : జిల్లా అభివృద్ధి సమీక్ష సవేమాశం ఆదివారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ సమావేశ హాలులో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రితో పాటు రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర నివేదికలు రూపొందించాలని జిల్లా అధికారులందరికీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.

దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు

ప్రజాశక్తి-రాయచోటి : జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం మిషన్ పాత్ హోల్ ఫ్రీ కార్యక్రమాన్ని శనివారం నుంచి నిర్వహించబోతున్నట్లుగా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేసేందుకు ప్రభుత్వం మిషన్ పాత్ హోల్ ఫ్రీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించనుందని, జిల్లాలో అదే రోజున ఆరు నియోజకవర్గాలలో ఆరు ముఖ్యమైన రహదారులలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లుగా పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో సంబేపల్లిలో సికె రోడ్డు నుంచి నరసారెడ్డి పల్లె రహదారిపై దెబ్బతిన్న ప్రదేశాలలో మరమ్మతులు, కోడూరు నియోజకవర్గంలో పెద్దఓరంపాడు నుండి ఎల్లాయిపల్లి ఆశ్రమం వరకు, పీలేరు నియోజకవర్గంలో పొంతల చెరువు నుండి తిమ్మాపురం, మదనపల్లి నియోజకవర్గంలో అనంతపూర్-పలమనేరు రహదారి నుండి బొమ్మనచెరువు, రాజంపేట నియోజకవర్గంలో సిఆర్‌ఎ రహదారి నుండి తాళ్లపాక వరకు, తంబళ్లపల్లె నియోజకవర్గంలో కోటకొండ నుండి దందువారిపల్లి రహదారి పైన మరమ్మతులుచేయనున్నట్లు పేర్కొన్నారు.

'కౌశల్' పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాయచోటి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశించిన కౌశల్ ప్రతిభాన్వేషణకు పోటీలకు దరఖాస్తులు ఆహ్వాని స్తునట్లు డిఇఒ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం డిఇఒ కార్యాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన మండలి, ఎపి సైన్స్ సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కౌశల్ 2024 క్విజ్, పోస్టర్ పోటీలకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు www.bvmap.org అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కౌశల్ కో-ఆర్డినేటర్ మధుమతి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, విషయ విశ్లేషణ, భారతీయ విజ్ఞాన శాస్త్రం పట్ల నిబద్ధత పెంచే దిశగా ఈ పరీక్షలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌశల్ రాష్ట్ర అకడమిక్ టీం మెంబర్ ఆంజనేయులు, ఎపి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నరసిం హులు, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ ఓబుల్‌రెడ్డి, జిల్లా కౌశల్ జాయింట్ కో-ఆర్డినేటర్ కవిత, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బలరాం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఇఒ సుబ్రహ్మణ్యం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రేపు యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభ

- జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల మూడవ తేదీ నుంచి జరగనున్న యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.హరి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు కోరారు. శుక్రవారం మహాసభల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ప్రాధాన్యతగా తలంచి గత 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ముందుకు వెళుతున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలను పురస్కరించుకొని జిల్లా మహాసభలు ఆదివారం మదనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలను పురస్కరించుకుని జిల్లాలోని ఉపాధ్యాయులు, యుటిఎఫ్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి మాజీ చైర్మన్ విఠపు బాలసుబ్రహ్మణ్యం, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతారని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సదస్సు, ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ కార్యాచరణలు నిర్దేశించుకోవడానికి సంసిద్ధులు కావాలని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాజంపేట మండల అధ్యక్షులు జి.నాగేంద్ర, నాయకులు వెంకట రమణ, లింగప్ప నాయుడు, చిన్న గంగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం వారు శుక్రవారం డిస్కవర్ ది ఫ్యూచర్ టెక్నాలజీస్‌పై సెమినార్ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో కొత్త టెక్నాలజీస్ మన ముందుకు వస్తాయని తెలిపారు. కొత్త కొత్త టెక్నాలజీస్‌ని ఏ విధంగా కనుగొనవచ్చును దానిని ఉపయోగించుకొని ఏ విధంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చును వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సెమినార్లలో పాల్గొని మేధాశక్తిని పెంచుకోవాలని తెలిపారు. కృషితో పట్టుదలతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఎన్నో కొత్త టెక్నాలజీస్‌ని నేటి విద్యార్థులే కనుగొనాలని, భవిష్యత్తులో వచ్చే ఎన్నో కొత్త కొత్త టెక్నాలజీస్‌ని ఉపయోగించుకొని ముందుకు సాగాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్.నాగమల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు, ఇసిఇ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె.వి.వి.వరప్రసాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిఐటియు, ఆటో యూనియన్ నాయకులు

మద్యం దుకాణాలు తొలగించాలి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాత బస్టాండు వద్ద గల బ్రహ్మంగారి ఆలయం సమీపంలో ఉన్న బ్రాందీ షాపు వద్ద ఆటో కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మయూరి, లక్ష్మీనరసింహ బ్రాందీ షాపులను నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని, ఎన్నో ఏళ్లగా ఆటో కార్మికులు ఏర్పాటు చేసుకున్న ఆటో స్టాండ్‌ను తొలగించాలని బెదిరించడం దారుణమన్నారు. ఎక్సైజ్ అధికారులు మద్యం షాపుల యజమానుల వద్ద మామూళ్లు తీసుకుని వారికి వత్తాసు పలకడం అన్యాయమని తెలిపారు. అనంతరం ఆర్‌ఎస్ రోడ్డు మీదుగా ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ ఎస్‌ఐ సుధాకర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఎక్సైజ్ ఎస్‌ఐ మాట్లాడుతూ రెండు వారాల లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాయకులు అక్కడి నుండి పట్టణ పోలీసుస్టేషన్‌లో సిఐకి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు శ్రీనివాసులు, రాణా ప్రతాప్, ప్రశాంత్, షణ్ముఖేష్, అలీఖాన్, సుబ్బరాయుడు, సుబ్బు, ప్రసాద్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ కళాశాల ఎంబిఎ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రొద్దుటూరు సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఉత్సవం పోటీలలో ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎం.రాఘవేంద్ర, ఎస్.పవన్ కుమార్, పి.గోవింద లిఖిత బిజినెస్ క్విజ్‌లో మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు. ఇదే పోటీలలో సి.ఎం.ప్రమోధిని యువ మేనేజర్ పోటీలలో మొదటి బహుమతి పొందినట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ డాక్టర్. శ్రీమంతబసు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ గీత దేవి తదితరులు అభినందనలు తెలియజేసారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తున్న కళాశాల హెచ్ఒడిలు

డిప్యూటీ డిఇఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

'కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వర డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ డిఇఒ శివ ప్రకాష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు జిఒ నెంబర్ 1, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖ నిబంధనలను అతిక్రమిస్తూ వ్యవహరిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా నడుపుతున్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు పూర్తి విఫలమయ్యారన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాల నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు సైతం వేయకుండా విద్యాశాఖను తప్పుదోవ పట్టిస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకుడు రామ్ చరణ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సూర్య వర్ధన్, వినోద్, పవన్ కళ్యాణ్, కుమార్, సాకేత్ పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 26 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడ్ ఆప్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో నాలుగు కంపెనీలు అయిన ముత్తూట్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, యంగ్ ఇండియా, టిడిఎస్ ఇండియన్ ఇండోన్ ఎల్‌టిడి పాల్గొన్నాయన్నారు. కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 98 మంది హాజరు కాగా 26 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగార్జున, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దోనప్ప, స్కిల్ డెవలప్‌మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్, ఎపిఎస్‌డిసి ఆఫీసర్ శ్రీనివాస్, సీడప్ స్టాఫ్ పెంచలయ్య పాల్గొన్నారు.

మేడా రఘునాథరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రామాలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అరవపల్లె గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి రూ.5లక్షలు విరాళం అందించారు. ఆయన ధర్మకర్త మండలి సభ్యులు కలిసి అరవపల్లెలో నిర్మాణంలో ఉన్న ఆలయ నిర్మాణానికి సహకరించవలసిందిగా ఎంపీని కోరినట్లు తెలిపారు. ఎంపీ తక్షణమే స్పందించి ధ్వజస్తంభం ఇత్తడి తొడుగు పూర్తిగా ఏర్పాటు చేయుటకు, ఇతర నిర్మాణాలకు రూ.5లక్షలు విరాళం ప్రకటించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏదైనా అవసరం వస్తే తన సహకారం ఉంటుందని చెప్పారని అన్నారు. దేవ స్థానం ఆలయ కమిటీ తరపున ఎంపీకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు గంపా సుధాకర్, నడివీధి సుధాకర్,పి మహేష్, కలిశెట్టి శివప్రసాద్, ఎ.శ్రీచరణ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి చిన్నమండెం

మండల కేంద్రం చిన్నమండెంలోని జడ్‌పి హైస్కూల్‌లో మంత్రి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రతి గ్రామంలో బోర్లు వేసి మోటార్లు బిగించి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇప్పించి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా నిచ్చల్ నాగిరెడ్డిని గ్రామ ప్రజలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

విఆర్ఎ కుటుంబాన్ని పరామర్శించిన తహశీల్దార్

ప్రజాశక్తి-కలకడ

అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విఆర్ఎ లక్ష్మయ్య కుటుంబాన్ని తహశీల్దార్ ఫణికుమార్ పరామర్శించారు. మండలంలోని నడించర్ల గ్రామపంచాయతీలో విఆర్ఎ విధులు నిర్వహిస్తూ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు తెలిపారు. లక్ష్మయ్య దహన క్రియలకు ప్రభుత్వ తరపు నుంచి రూ.20వేలు కుటుంబ సభ్యులకు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిఇఒను కలిసిన ఎస్‌టియు నాయకులు

ప్రజాశక్తి-పుల్లంపేట

అన్నమయ్య జిల్లా నూతనడి డిఇఒగా బాధ్యతలు చేపట్టిన కె.సుబ్రహ్మణ్యంను ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యంరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయ రెడ్డి, రీజనల్ కన్వీనర్ నరసింహ, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు ఆలూరు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ శ్రీహరి, పుల్లంపేట మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ సీనియర్ ఎస్టీయూ నాయకులు ఎన్. సత్య నారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎస్‌టియు తరుపున సహాయ సహకారాలు అందిస్తామని డిఇఒకు తెలిపారు. అపార్ సమస్యల గురించి నూతన డిఇఒ దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల మీద ఒత్తిడి లేకుండా చూడాలని కోరినట్లు తెలిపారు.

నేడు కలకడ మండల అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి-కలకడ

మండల అభివృద్ధిపై మండల స్థాయి అధికారులచే శనివారం ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని ఎంపిడిఒ అబ్దుల్‌రహీం తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం అధికారులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు సమావేశానికి హాజరుకావాలన్నారు.

5న హార్టికల్చర్ కోర్సుల్లో నాలుగో దశ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కలికిరి : హార్టికల్చర్ కోర్సుల్లో నాలుగవ దశ మాన్యువల్ కౌన్సెలింగ్ ఉద్యాన వన శాఖ విశ్వవిద్యాలయం రామన్నగూడెంలో ఈనెల 5న నిర్వహిస్తారని ఉద్యానవన శాఖ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని ఐదు అనుబంధ, మూడు అఫ్లికేటెడ్ కళాశాలలో ప్రవేశం కొరకు ఇంతకుముందు నమోదు చేసుకున్న లేక కొత్తగా నమోదు చేసుకున్న వారికి ఈనెల 5న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. అవసరమైన విద్యార్థులు తగు ధ్రువపత్రాలతో రామన్నగూడెంలోని ఉద్యానవన కళాశాలకు హాజరు కావాలని తెలిపారు.

పింఛన్ల పంపిణీలో జిల్లాలో మూడవ స్థానం : ఎంపిడిఒ

ప్రజాశక్తి-రామసముద్రం : మండలంలో పెద్దకురప్పల్లె పంచాయతి తిరుమలరెడ్డి గారిపల్లెలో శుక్రవారం ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఒ భానుప్రసాద్ లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేశారు. మండలంలో 6450 పెన్షన్లుకు గానూ సాయంత్రం 4.30 వరకు 96శాతం ఫించన్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలో మొదటి రోజు సాయంత్రకు రామసముద్రం మండలం 3వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మిగిలిన 4 శాతం పెన్షన్లు రెండవ రోజు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎం గీత, వెటర్నరీ అసిస్టెంట్ నాగ భూషణ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలో సాయంత్రం 6 గంటల వరకు 94.13శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ఉపేంద్రరెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 623 మంది పింఛన్ దారులు ఉండగా 5,938 మంది పంపిణీ చేసినట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సర్వర్ మోరాయించడంతో పంపిణీ ఆలస్యం అయిందన్నారు. శనివారం వందశాతం పూర్తి చేస్తామని ఎంపిడిఒ చెప్పారు.

రామసముద్రం : మహిళకు పింఛన్‌ను అందిస్తున్న ఎంపిడిఒ

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PILER
H.M.O.P No. 90 Of 2022

Smt Vootupalle Sumalatha ...Petitioner
Vs
Sri Rachapalle Ganesh Kumar ...Respondent

NOTICE TO RESPONDENT

To
Sri Rachapalle Ganesh Kumar, S/o Papanna, R/at Tirupati Road, Vayalpad Mandal, Annamayya District.

Where as the above named petitioner filed the above petition for grant of Divorce and the same is hereby posted to 18.11.2024 for your appearance. Hence, you are hereby noticed to attend either personally or through a pleader and represent your case, else the matter will be decided as ex-parte.

By order of the Honorable court
SRI A. NARASIMHA REDDY
Advocate for Petitioner

మహారాజశ్రీ రాయచోటిప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 112/2024

గాలి వెంకట్రమణ నాయుడు, తండ్రి నారాయణ, వయస్సు 75 సం॥లు, డో.నెం. 1/37, గాలివారిపల్లె గ్రామం, కంభంవారి పల్లె మండలం, అన్నమయ్య జిల్లా.

వర్సెస్

చౌగాని అంజద్ ఖాన్, తండ్రి జాఫర్ ఖాన్, 50 సం॥రాలు డో.నెం. 29/141-7, అలీమాబాద్ వీధి, రాయచోటి టౌన్ & మండలం.

నోటీసు ప్రకటన

పై నంబరు దావాలో వాది ప్రతివాది అయిన నీపైన అగ్రిమెంటు బాకీ రూ.9,00,000 రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీరు 25.11.2024 తేదీన ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గానీ, వకీలుద్వారా గానీ హాజరై మీకున్న ఆక్షేపణలు తెల్పుకొనవలయును. లేనంతట పరోక్షమున తీర్మానించబడును అని యిందుమూలముగా తెల్పుచున్నాము.

"మహారాజశ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు"
ఇట్లు
ఆర్. వీరభద్రయ్య
వాదిపరం అడ్వకేట్
సెల్: 9441794038, 8919598646

దూడను చంపిన చిరుత పులి

- రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్న అటవీశాఖ అధికారులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలం పరిధి ముష్టూరు పంచాయతీలోని చల్లావారిపల్లె సమీపంలో చిరుత పులి దూడను చంపిన సంఘటన గురువారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళితే..ముష్టూరు పంచాయతీ చల్లావారిపల్లెకు చెందిన రైతు ఆకుల ఆదన్న బోడికొండకు సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలం వద్ద పశువుల షెడ్ నిర్మించుకొని తన పశువులను అక్కడే ఉంచుతున్నాడని తెలిపారు. గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో పశువుల వద్ద పాలు పిండుకుని ఇంటికి వచ్చి డిపోకు పాలు పోసినట్లు చెప్పారు. అనంతరం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లగా షెడ్డులో కట్టి ఉంచిన దూడ కనిపించకపోవడంతో, చుట్టూ ప్రక్కల వెతకగా రక్తపు మరకల జాడలు కనిపించాయని అన్నారు. ఏదో అటవి జంతువు దాడి చేసిందని గ్రహించి రక్తపు మరకల జాడను అనుసరిస్తూ వెతకగా సమీపంలోని బోడికొండ వద్ద రాళ్ల మధ్యలో చిరుత పులి దాడిలో మృతిచెందిన దూడను కనుగొన్నట్లు చెప్పారు. అప్పటికే దూడ వెనుక భాగంలో పులి తినేసిందని చెప్పారు. వెంటనే సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు, రెవెన్యూ అధికారులకు అందించామని చెప్పారు. విఆర్ఓ నాగేశ్వరరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించినట్లు తెలి పారు. సమాచారం అందుకున్న తవళం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దీప ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, అటవీ శాఖ అధికారి మదనపల్లె డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మదన్ మోహన్, ఎఫ్‌బిఓ దీపతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి, దూడ మృతి చెందిన విధానాన్ని, చిరుత పులి ఆనవాళ్లను గుర్తించినట్లు తెలిపారు. చిరుత పులి మొదట దూడ మెడపై దాడి చేసి, చంపి వేసిన అనంతరం దూడ వెనుక భాగంలో కొంతమేర తిన్నట్లు వెల్లడించారు. చిరుత పులి దాడితోనే దూడ మృతి చెందిందని నిర్ధారించుకొని, పోస్టుమార్టం నిమిత్తం పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్‌కు సమాచారం అందించామని తెలిపారు. అనంతరం పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో దూడకు పోస్టుమార్టం నిర్వహించి, దూడను పాతి పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మదనమోహన్ మాట్లాడుతూ బోడికొండ పరిసర ప్రాంతాలలోని పల్లె ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ పొలాల వద్ద రాత్రి వేళల్లో పశువులను, గొర్రెలు, మేకలను ఉంచరాదని తెలియజేశారు. బోడికొండ పరిసర ప్రాంతాల్లో పులి సంచారం పై దండోరాను వేయిస్తామని తెలిపారు. ప్రజలు కానీ, రైతుల కానీ వన్యప్రాణులకు ఎటువంటి ప్రాణహాని కలిగించకూడదని, అలాకాకుండా వన్యప్రాణులకు ప్రాణానికి హాని కలిగిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వన్యప్రాణుల వల్ల రైతులకు ఏదైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. ప్రస్తుతం చిరుత పులి సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదేని సమాచారం తెలిసిన అటవీశాఖ అధికారులకు వెంటనే తెలియజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దీప, పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్, వెటర్నరీ అసిస్టెంట్ గుర్రప్ప, విఆర్ఓ నాగేశ్వరరావు, విఆర్ఓ శివశంకర్, రైతులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో మృతి చెందిన దూడను చూపుతున్న అటవీశాఖ అధికారులు

హామీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

పీలేరులో ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం దీపం 2 పథకం క్రింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరల నుంచి మహిళలకు ఊరట కల్పించాలన్న లక్ష్యంతో ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నడుస్తున్న కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు ఇప్పటికే అందజేశారని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కింద అర్హులైన మహిళలకు ప్రభుత్వం ఇచ్చే సొమ్ము తమ ఖాతాల్లో పడనట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలని తెలిపారు. పీలేరులోని శ్రీ దుర్గా గ్యాస్ ఏజెన్సీ ద్వారా 18,510 మందికి, జగదీశ్వరి గ్యాస్ ఏజెన్సీ ద్వారా 8,599 మందికి మొత్తం 27, 109 మంది లబ్ధిదారులకు దీపం 2 పథకం ద్వారా లబ్ధి చేకూరితోందని ఇందుకోసం ప్రభుత్వం రూ.7 కోట్ల 29 లక్షలు వెచ్చిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ భీమేశ్వరరావు, ఎంపిడిఒ శివశంకర్, ఇఒఆర్‌డి లతీఫ్ ఖాన్, వెలుగు ఎపిఎం జోహార్‌బాషా, ఇతర సంబంధిత అధికారులు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి డాక్టర్ మల్లెల రెడ్డిబాషా, పురం రామ్మూర్తి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** మదనపల్లి మండలంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా సుడిగాలి పర్యటనలు చేశారు. శుక్రవారం అవ్వ, తాతలకు, వికలాంగులు, వితంతువులకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు రోడ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టిప్పు సుల్తాన్ మైదానంలో దీపం పథకం-2 ప్రారంభోత్స సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల వాగ్దానాల్లో చెప్పిన విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారు లందరికీ దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి, శ్రీరామ రామాంజనేయులు, మస్తాన్,రామూర్తి నాయుడు, నాగూర్ వలి, షంషీర్, కరీముల్లా, బీదం గురునాథ్ యాదవ్, జి.వి.నాయుడు,జెసిబీ మధు, జెసిబి వేణు, గౌతమ్ పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** ఉచిత గ్యాస్ సిలండర్ల పంపిణీని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రూపానంద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో దేనికి ప్రధాన్యం ఇద్దామని ముఖ్య మంత్రితో జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలకు అడుగగా ఉచిత సిలిండర్ల పథకం అమలు చేద్దా మని చెప్పానని సూచించగా అదే పథకాన్ని అమలు చేయడం నాకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్ పేర్కొన్నారు. గురువారం ఇందిరాగాంధీ 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బెంగుళూరు బస్టాండ్ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్య క్షురాలు మీనా కుమారి, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్, డాక్టర్ ఎస్.కేబాషా, సోమశేఖర్, గుర్రం కొండ మండల అధ్యక్షులు సమీర్, గంగులప్ప, మహబూబ్ పీర్, శరత్ కుమార్ రెడ్డి, రవీంద్ర, మహమ్మద్ అలీ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

కలకడ: దీపావళి సంబరాల్లో మహిళలు

వాడవాడలా దీపావళి సంబరాలు

ప్రజాశక్తి-కలకడ

మండలంలో దీపావళి సంబరాలను వాడవాడల అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మండలంలోని దేవలంపేట, కలకడ, అగ్రహారం, ఎర్రకోటపల్లి, పాపిరెడ్డిగారిపల్లి, కోన పలు గ్రామాలలో దీపావళి వేడుకలను నిర్వహించుకున్నారు.దీపావళి సందర్భంగా ఇళ్ల ముంగిళ్ళలో దీపాలను వెలిగించి టపాసులు పేల్చుకుని పిండి వంటలు చేసుకుని సంబరాలు చేసుకున్నారు. **మదనపల్లె అర్బన్ :** స్థానిక వెలుగు సంస్థలో దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మదనపల్లి ఫైర్ ఆఫీసర్ శివప్ప, డిఒపి సుధాకర్‌రెడ్డి, ఎల్ఎఫ్ విజయభాస్కర్, నరసింహులు దివ్యాంగులు, వృద్ధులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి టపాసులను కన్వీనర్ భాగ్యలక్ష్మికి అంద జేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీనా కుమారి, వార్డెన్ స్వీటీ, సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

లండన్ ఎగ్జిబిషన్‌లో వెలుగు విద్యార్థుల సందడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె-కదిరి రోడ్డులోని టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్‌లో నిర్వహించబడుతున్న లండన్ బ్రిడ్జి ఎగ్జిబిషన్‌లో వెలుగు సంస్థ విద్యార్థులు, వృద్ధులు సందడి చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకుని వెలుగు సంస్థ విద్యార్థులు, వృద్ధులకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఉచిత ప్రవేశాన్ని కలుగజేశారు. ఎగ్జిబిషన్ లో ఉన్న కొలంబస్, బ్రేక్ డాన్స్, జాయింట్ వీల్ లను ఎక్కి హుషారుగా గడిపి, సందడి చేశారు. అనంతరం వెలుగు స్కూల్లో తయారు చేసిన క్రాఫ్ట్ వస్తువులను స్టాల్ ఏర్పాటు చేసి విక్రయించారు. విభిన్న ప్రతి భావంతులైన విద్యార్థులు, వృద్ధులకు ఉచిత ప్రవే శాన్ని కల్పించినందుకు నిర్వాహకులు, అడ్మినిస్ట్రేటర్ కలకడ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి-పీలేరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం మరువలేనిదని పీలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక వారపు సంత వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు మద్రాసు ప్రెసిడెన్సీలోని తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలన్నా లక్ష్యంతో పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేపట్టి చివరికి రాష్ట్రం కోసం ప్రాణమే త్యాగం చేశారని గుర్తు చేశారు. అమర జీవి త్యాగాన్ని మనమందరం గుర్తుంచుకొని మన భావితరాలకు కూడా దీన్ని గుర్తు చేయాల్సిన బాధ్యత మనకుందని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆవోపా అధ్యక్షులు రాచపల్లి శ్రీనివాసులు, రాష్ట్ర సభ్యులు రాచపల్లి కృష్ణమూర్తి, బి. సురేష్, పీలేరు యూనిట్ అధ్యక్షులు కేసర్ల సురేష్ బాబు, సభ్యులు జె. అరవింద్, గణపతి, బాలసుబ్రమణ్యం, అశోక్, జయచంద్ర, మురళి, హరి, ముచ్చర్ల శీన, వహీదా పాల్గొన్నారు.

పేదలకే సంక్షేమ పథకాలు

- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికీ పెన్షన్ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తూ పేదలకే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటిమంత్రి లోకేష్, కమలాపురం ఎమ్మెల్యే చైతన్యరెడ్డి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో దీపావళి వెలుగులో ఉచిత గ్యాస్ ప్రారంభించారని పేర్కొన్నారు. ఇందుకు రూ.895 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రం లో 175 అన్నా క్యాంటీన్ల ద్వారా దాదాపు రూ. 2లక్షల మంది పేదల కడుపునింపుతున్నారని చెప్పారు.ఇప్పటికే డిఎస్‌సిలో 16,347 ఉద్యోగాలు, ఉద్యోగులకు, పెన్షనర్లకు 1న జీతాలు, రైతు భద్రతకోసం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశారని అన్నారు.

పుల్లంపేట: సిఎంసహాయ నిధి చెక్కును బాధితురాలికి అందిస్తున్న రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే

సిఎం సహాయనిధి పేదలకు వరం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిందని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గానికి సంబంధించి రూ.5 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చులకు, ఆపరేషన్లకు సంబంధించి బిల్లులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి సిఎం మంజూరు చేస్తున్నారని అన్నారు. **పుల్లంపేట:** మండల పరిధిలోని రెడ్డిపల్లి పేట గ్రామానికి చెందిన రొంపిచర్ల లక్ష్మి నరసమ్మకి శుక్రవారం రైల్వే కోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1.25లక్షల చెక్కును అందించారు.ఈ సందర్భంగా లక్ష్మీనరసింహ మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి, నియోజకవర్గ అభివృద్ధి అజెండాగా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరుతూ, గ్రామ గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యలు తీర్చి దిద్దుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు.సిఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రూపానంద రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలు ప్రేమ్‌కుమార్, శివాజీ పాల్గొన్నారు.

నేడు గాలివీడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గాలివీడు : స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో ఎంపిపి అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎస్‌ఎ.జోహార్ బాబు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, కో-ఆప్షన్ మెంబర్, మండలస్థాయి అధికారులు సమగ్ర పూర్తి సమా చారంతో మండల సమావేశం హాజరుకావాలని పేర్కొన్నారు. సమావేశానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. **రామాపురం :** మండల పరిషత్ కార్యాలయంలోని సభ భవన్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ఎంపిపి విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జాషువా తెలిపారు. ఈ సమావే శానికి రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజర వుతారని ఆయన అన్నారు. మండలంలోని మండల శాఖ అధికారులు, జడ్‌పి టిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు హాజరు కావాలని కోరారు.

ఆనంద నిలయం అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి : మదనపల్లె అర్బన్ : ధాత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనంద నిలయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని షాజహాన్ బాషా స్పష్టం చేశారు. ఆనంద నిలయంలో గురువారం రాత్రి దీపావళి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా వృద్ధులకు, సిబ్బందికి నూతన వస్త్రాలు, టపాసులను అందించారు.వృద్ధులకు ధాత్రీ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ధాత్రీ సంస్థకి స్థలం కావాలని సభ్యులు డాక్టర్ స్వాతి, చక్రపాణి విన్నవించగా బి.కె.పల్లిలో పది కుంటుల స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఆ స్థలంలో మహిళా ఉపాధి ప్రాంగణం ఏర్పాటు చేసి చుట్టుపక్కల ఉన్న మహిళలకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయమని చెప్పారు. ధాత్రీ సభ్యులు, సిబ్బంది, వృద్ధులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

కురవంక అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కురవంక పంచాయతీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం పంచాయతీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ పసుపులేటి చలపతి, ఉప సర్పంచ్ బైగారి భారతి నాయుడులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీలను పంచాయతీలకు మహర్దశను తీసుకొచ్చేందుకు అధిక నిధులను కేటాయిస్తున్నారన్నారు. కురవంక పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. అనంతరం సర్పంచ్ చలపతి మాట్లాడుతూ అభివృద్ధిలో పంచాయతీని అగ్రగామిగా నిలిపేందుకు నిర్విరా మంగా కృషి చేస్తున్నామన్నారు. అధికారుల సహకారం మరువ లేనిదన్నారు. ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో మున్ముందు మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భారతి, పంచాయతీ సెక్రటరీ షబానా, తులసి శ్రీనివాసులు, వార్డు మెంబర్ నాగరాజు, ప్రజలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

మనస్తాపంతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

డ్రిప్పు పైపులకు నిప్పు పెట్టాడని నింద మోపడంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం ములకలచెరువు మండలంలో వెలుగు చూసింది. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని గూడుపల్లి పంచాయితీ, కనుగొండోల్లపల్లికి చెందిన రైతు తోట చంద్ర(56) వ్యవసాయం చేసుకుం టూ జీవనం చేసేవాడని చెప్పారు. పొరుగు పొలానికి చెందిన కొందరు రైతులు తమ డ్రిప్పు పైపులకు చంద్ర నిప్పు పెట్టాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు చంద్రను స్టేషన్‌కు పిలిచి విచారించారు. అకారణంగా తనపై నింద మోపి పోలీసుస్టేషన్ వెళ్లేలా చేశారని అవమానంగా భావించి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని తెలిపారు. ఇంటిలో అందరూ నిద్రపోయాక ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడని తెలిపారు. రైతు ఆత్మహత్య సమాచారం అందుకున్న ములకలచెరువు సిఐ రాజారెడ్డి, ఎస్ఐ గాయత్రి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహాన్నితరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజారెడ్డి తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ : ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని ఈతోటవారిపల్లె వద్ద గల పేరాలగుట్ట వద్ద రెండ బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైనట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఈ ప్రమాదంలో ఈతోటవారిపల్లెకి చెందిన కదిరి రామకృష్ణకు తీవ్ర గాయాలు కాగా మరొక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారిని 108 వాహనంలో వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

12 మంది కోడి పందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కలికిరి

మండల పరిధిలోని చీకటిపల్లి పంచాయతీ, రంగనాథపురం సమీపంలో పేకాట ఆడుతున్న 12 మంది కోడి పందెం రాయుళ్లను అరెస్టు చేసినట్లు సిఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. రంగనాథపురం సమీపంలో కోడి పందెం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు రాయచోటి డిఎస్‌పి ఆదేశాల మేరకు తమ సిబ్బంది కోడి పందెం ఆడుతున్న వారిని చుట్టుముట్టి 12 మందిని అదుపులోకి తీసుకోగా మరి కొందరు పారిపోయినట్లు తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుంచి 9పందెం కోళ్ళు, రూ.19,990లు నగదు, 25 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కలికిరి మండ లంలో జూదం, కోడి పందెలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.